కేటీఆర్‌ను కలిసిన ధరణి రాజేశ్

కేటీఆర్‌తో ధరణి రాజేష్

ఉట్నూర్ రూరల్, జనవరి 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని స్వగృహంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో దవాఖానల పాలవుతున్నారని హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాట పట్టాలని సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునపు కృషి చేయాలని సూచించారని తెలిపారు.

ప్రభుత్వ ప్రయోజనాలను అందేలా చూస్తాం

చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న కలెక్టర్

ఎదులాపురం, జనవరి 20 : నార్నూర్ మండలంలో జరిగిన ప్రమాద ఘటన బాధితుల్లో మృతి చెందిన వారికి ప్రభుత్వ పరంగా వర్తించే ప్రయోజనాలను అందజేయడానికి కృషి చేస్తామని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు. గాయపడ్డ వారు కోలుకుంటున్నారని, వీరిలో ఏడుగురికి ఆర్థో సర్జరీలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన ఆపరేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. కలెక్టర్ వెంట రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వైద్యులున్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం

సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బైంసా, జనవరి, 20: పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు విలాస్ గాదేవార్‌ను బీఆర్ఎస్ నాయకులు పూలమాల శాలువాతో సత్కరించారు. ఇందులో ఎన్నెల అనిల్, దత్తు, ధశరథ్, శ్యామ్, సంజీవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

ఆర్టీఐ రాష్ట్ర సభ్యుడిగా సుభాష్

నిర్మల్ అర్బన్, జనవరి 20: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమి టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా సుభాష్‌ను నియమిస్తున్న ట్లు రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తెలిపారు. సోమవారం నిర్మల్ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి ఆర్టీఐపై అవగాహన కల్పించాలని, ప్రజలను చైతన్య వంతులను చేయాలని సూచించారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

భైంసా, జనవరి, 20 : పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వేణు కళ్యాణ్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, సతీశ్, పట్టణ సీఐ గోపినాథ్, తదితరులున్నారు.

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఫోరం

గుడిహత్నూర్, జనవరి 20: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ఫోరం పనిచేస్తోందని విద్యుత్ ఫోరం నిజామాబాద్ (సీజీఆర్ఎఫ్) చైర్మన్ ఎరుకుల నారాయణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సోమవారం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరెంటు సరఫరాలో సమస్యలు వచ్చినప్పుడు స్థానిక విద్యుత్ సిబ్బంది ద్వారా పరిష్కారం కాకపోతే విద్యుత్ ఫోరం నిజామాబాద్ సంస్థకు ఫిర్యాదు చేస్తే తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలపై పలువురు ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఫోరం సభ్యులు నలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజాగౌడ్, డీఈ జే సుభాష్, ఏఈ గౌతం, ఎల్ఐ నూరిసింగ్, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 20: లక్ష్మణచాంద మండల కేంద్రంలో యాక్సెంచర్, ఈడీడీఐ ఆధ్వర్యంలో చేతితో తయారు చేసే నగలపై మహిళలకు శిక్షణ కల్పించగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సోమవారం ఎంపీడీవో రాధా రాథోడ్ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రవి, అలేఖ్య, మహిళలు పాల్గొన్నారు.

కిరణ్ కొమ్రేవార్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు

భైంసా, జనవరి, 20: పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కిరణ్ కొమ్రేవార్‌కు ఫోన్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు శ్యామ్, ఎన్నెల అనిల్, ధశరథ్, దత్తు, నంగి రాజేష్, కాశీనాథ్, పీరాజీ, తదితరులున్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, జనవరి 20 : గిరిజనుల నుంచి స్వీకరించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో జాదవ్ వసంత్‌రావు అన్నారు. సోమవారం గిరిజన దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ కుమ్రం భీం జిల్లా భీంగూడ గ్రామానికి చెందిన ఆత్రం భీంరావు తనకు బోర్‌వెల్ మంజూర్ చేయించాలని, జైనూర్ మండలం జంగావ్ గ్రామానికి చెందిన మౌనిక తమ గ్రామానికి అంగన్‌వాడీ సెంటర్ మంజూరు చేయాలన్నారు. ఇక్కడ ఏపీవో పీవీటీజీ మెప్రం మనోహర్, పీహెచ్‌వో సందీప్ కుమార్, ఏవో దామోదర స్వామి, పీసా కోఆర్డినేటర్ వసంత్‌రావు, జేడీఎం నాగభూషణం, అధికారులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇంద్రవెల్లి, జనవరి 20 : ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంద్రవెల్లి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సొరభ్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి16వ తేది వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంద్రవెల్లి మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో బాలికలు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు https:// tsemrs.telangana.gov.inకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

సారంగాపూర్, జనవరి 20ః మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి-అనసూయ దంపతులు ఇటీవల ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే సోమవారం మాజీ మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వారికి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులు చెప్పారు. ఇందులో మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లావెంకట్‌రాంరెడ్డి, అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అయిటి చందు, నాయకులు భూమేష్, రమణారెడ్డి, ముక్తేర్, లక్ష్మినారాయణ, కాశీనాథ్, సాయికృష్ణ, చంద్రశేఖర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సభలు పకడ్బందీగా నిర్వహించాలి

ఎదులాపురం, జనవరి 20 : ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న గ్రామసభలు పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా నాలుగు పథకాల అమలుపై రేపటి నుంచి నాలుగురోజుల పాటు నిర్వహించనున్న గ్రామ సభలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇక్కడ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువ రాజ్ మర్మట్, జడ్పీ సీఈవో జితేందర్, ప్రత్యేకాధికారులు, అధికారులున్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ఎదులాపురం, జనవరి 20: విద్యతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జి, యాకుత్‌పుర ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలక్ మందిర్‌లో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఎంఐఎం ఆధ్వర్యంలో ముద్రించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. దీనికి ఆయన ముఖ్య అథితిగా హాజరై విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుసా నిఖత్, ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఎంఐఎం నాయకులు మహ్మత్ రోహిత్, షానవాజ్, సిరాజ్ ఖద్రి, ఇనాయత్, ముదస్సిర్ షా, సలీం, షాహింద్ అహ్మద్ తవక్కల్ తదితరులున్నారు.

కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

బోథ్, జనవరి 20 : బోథ్‌లోని ఫ్రెండ్స్ క్లబ్ వద్ద యశోద ఫౌండేషన్ సోమవారం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మాసం అనిల్ కుమార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ ఫౌండేషన్ డైరెక్టర్ సంధ్యారాణి, పసుల చంటి, బత్తుల రమేశ్, నారాయణ, గౌస్, మహిళలున్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

సారంగాపూర్, జనవరి 20 : ప్రజా సమస్యల పరిష్కరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిర్మల్ ఏమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆలూర్, బోరిగాం, మల్లక్‌చించోలి, కంకెట, వైకుంఠపూర్ తాండ్ర(జీ), బీరవెల్లి గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, జామ్ నుంచి బీరవెల్లి వరకు రూ.1.85కోట్ల నిధులతో నూ తనంగా నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేదన్నారు. ఇక్కడ పంచాయతీరాజ్ డీఈ తుకా రాం, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, బీజేపీ నాయకులున్నారు.

‘మధ్యాహ్న’ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నార్నూర్ ఎంఈవో పవార్ అనితకు వినతిపత్రాన్ని అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నార్నూర్, జనవరి 20 : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర సభ్యుడు జాడే నాందేవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో పవార్ అనితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని ఆరోపించారు. వంట సరుకులు,కోడిగుడ్ల ధరలు విఫ రీతంగా పెరగడంతో మధ్యాహ్న భోజన కార్మికులు కొనుగొలు చేసే పరిస్థితి లేదని, ప్రభుత్వాలే సరఫరా చేయాలన్నారు. మెనూ చార్జీలు కనీసం రూ.25కు పెంచాలన్నారు. గౌరవ వేతనం పదివేలు పెంచుతామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా 9,10వ తరగతులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జాడే తాయిబాయి, మన్నలబాయి, స్రవంతి, సలిమా, కవిత, శివబాయి, సులోచన బాయి తదితరులున్నారు.

‘గుబిడి’కి ప్రారంభమైన ఆర్టీసీ బస్సు

- ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు గ్రామాల ప్రజల కృతజ్ఞతలు

బస్సు వద్ద గుబిడి గ్రామస్తులు

భీంపూర్, జనవరి 20: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల సరిహద్దు మారుమూల గుబిడి గ్రామానికి సోమవారం ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించింది. జిల్లా కేంద్రానికి 50, మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరాన ఉన్న రాష్ట్ర సరిహద్దు సమీప పెన్‌గంగ పరివాహక ఆవాసానికి గత వర్షాకాలం నుంచి రోడ్డు బాగులేక ఆర్టీసీ బస్సులు నిలిపివేసింది. దీనితో గుబిడి, కొజ్జన్‌గూడ, టోకిడిరాంపూర్ ప్రజలు పనుల కోసం 8 కిలోమీటర్లు కరంజి(టి) వరకు నడిచి వచ్చి ఆక్కడినుంచి జిల్లా, మండల కేంద్రాలకు పనుల నిమిత్తం వెళ్లివచ్చేవారు. బీఆర్ఎస్ హయాంలోనే ఈ రూట్‌లో వాగుపై బ్రిడ్జి పూర్తయింది. ఇక రోడ్డు సమస్య ప్రధానంగా మారింది. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు విన్నవించగా ఆయన 8 కిలోమీటర్ల రోడ్డు తాత్కాలిక మరమ్మతు చేయించి, ఆదిలాబాద్ ఆర్టీసీ డీఎం ప్రణీతతో మాట్లాడారు. ఫలితంగా సోమవారం బస్సులు మొదలయ్యాయి. ప్రస్తుతం ఆదిలాబాద్-కరంజి(టి) రూట్‌లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కృషితో కొనసాగుతున్నాయి. తరువాత గుబిడి వరకు తప్పక బీటీ రోడ్డు నిర్మాణం కూడా చేపడతామని ఎమ్మెల్యే మాట ఇచ్చారు. దీంతో మూడు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం జేశారు. ఎమ్మెల్యేకు, ఆర్టీసీ డీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

జైనథ్, జనవరి 20 : వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని భోరజ్ ఉమ్మడి తనిఖీ కేంద్రం ఎంవీఐ మార్గ రవీందర్ అన్నారు. సోమవారం 2025 జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా భారత్ చెక్‌పోస్టు ఆర్టీవో కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ అంశాలపై వాహనదారులకు వివరించారు. ఇక్కడ 44వ జాతీయ రహదారి పీఆర్డీ కెసర్ సింగ్, డ్రైవర్ వెంకన్న, ఏఈఈఎల్ సిబ్బంది, వాహనదారులున్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ఇచ్చోడ, జనవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం మండలంలోని మల్యాల, నర్సాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్పీవో ఫణిందర్, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీ జాదవ్ కైలాశ్, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి లక్ష్మి, కార్యదర్శులు సునీల్ నాయక్, ఏపీవో రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

బేల, జనవరి 20 : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని బేల ఎస్ఐ దివ్యభారతి అన్నారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్‌లో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఐ దివ్యభారతి హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలు రుచి చూశారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ఇక్కడ ట్రైనీ ఎస్ఐ సాయికుమార్, ఏఎస్ఐ జీవన్, ప్రిన్సిపాల్ సందీప్, ఉపాధ్యాయులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఇచ్చోడ, జనవరి 20 : మండలంలోని బోరిగామ గ్రామంలో 2004-05 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమ గురువులను సన్మానించారు. ఇక్కడ పాఠశాల పూర్వ విద్యార్థులున్నారు.

నీలుగాయి అప్పగింత

భైంసాటౌన్,జనవరి 20 : మండలంలోని కుంసర గ్రామ రైతులు సోమవారం మూడు నెలల నీలుగాయి పిల్లను నిర్మల్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. గ్రామ శివారులోని చేనులో అటుగా వెళ్తున్న రైతులకు నీలుగాయి పిల్ల నడవలేని స్థితిలో కనబడగా అటవీ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అధికారులు గ్రామానికి చేరుకుని మాజీ సర్పంచ్ ప్రవీణ్, కారోబారి గణేశ్ సమక్షంలో నీలుగాయి పిల్లను స్వాధీనం చేసుకుని కార్యాలయానికి తీసుకెళ్లారు. అటవీ శాఖ ఫ్లయింగ్ స్వాడ్ ఎఫ్ఆర్‌వో అనిత,డిప్యూటీ రేంజ్ అధికారి ఇర్ఫా నొద్దీన్,ఎఫ్ఎస్‌వో హర్షద్ రాజా,బీట్ ఆఫీసర్ ఆలీర తదితరులున్నారు.

‘ధోబీ వద్దు మడేల్ ముద్దు’

జైనథ్, జనవరి 20 : తెలంగాణలో రజకులకు సంబంధించి ధోబీ వద్దు మడేల్ ముద్దు అని రజక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు స్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వన్నర్ ధోబీ అనే పదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ గెజిట్‌ల్లో చేర్చడానికి అంగీకరించేది లేదన్నారు. వన్నర్ పదానికి బదులుగా మడెల్ అనే పదం తమ ఆత్మగౌరవానికి తగిన విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి అశోక్, గౌరవాధ్యక్షుడు అరుగుల స్వామి, ప్రధాన కార్యదర్శి అంపెల్లి స్వామి, నాయకులు తాపురం శ్రీనివాస్, ఓరిగంటి నర్సింలు పాల్గొన్నారు.

గంజాయి దహనం

ఎదులాపురం, జనవరి 20: ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన 26 కేసుల్లో 78 కిలోల 295 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి వద్ద గల శ్రీ మెడీకేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయిని దహనం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కే పాండేరావు, డీసీఆర్బీ ఎస్ఐ హకీమ్ తదితరులున్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ఎదులాపురం, జనవరి 20 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రవాణా శాఖాధికారులు రైల్వేస్టేషన్ ఎదుట ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆటోడ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నిబంధలను పాటించాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎవీఐలు ఫాయిమా సుల్తానా, నల్ల ప్రత్యూషా, సిబ్బంది ఉన్నారు.

ట్యూషన్ ఫీజ్ చెల్లించేందుకు ఈనెల 25 చివరి తేదీ

ఎదులాపురం, జనవరి 20: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ రెండు, మూడో సంవత్సరం, పీజీ రెండో సంవత్సరం ట్యూషన్ ఫీజు 2024-2025 చెల్లించేందుకు ఈనెల 25న చివరి తేది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సైన్సెస్ పిన్సిపల్ డాక్టర్ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూషన్ ఫీజు చెల్లించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

భైంసా, జనవరి, 20 : విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంఐఎం ఆధ్వర్యంలో రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌లను పంపిణీ చేశారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, కౌన్సిలర్లు ఫయజుల్లాఖాన్, బాబా, మాజీద్, ఇర్ఫాన్, కోఆప్షన్ మెంబర్ ఇంతియాజ్, నాయకులు తదితరులున్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ఇచ్చోడ, జనవరి 20 : మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పందించి నిధులు విడుదల చేశారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

ఎదులాపురం, జనవరి 20: పట్టణంలోని మహాలక్ష్మీవాడ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లోని సామగ్రి దగ్ధమైంది. మహాలక్ష్మీవాడకు చెందిన కవిత సోమవారం పనిపై ఇంటి నుంచి బయటకు వెళ్లగా ఆ సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఇంట్లోని ఎలక్ట్రానిక్ వస్తువులతోపాటు నిత్యావసర సరుకులు, సామగ్రి కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరింది.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కుభీర్ వాసి

కుభీర్, జనవరి 20 : మండల కేంద్రానికి చెందిన రెడ్డిశెట్టి సంతోష్‌ను ఆర్యవైశ్య సంఘం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడి పదవి వరించింది. ఆదివారం జరిగిన జిల్లాలోని ఆర్యవైశ్యుల కార్యవర్గ ఎన్నిక సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా సోమవారం మండలంలోని ఆయా గామాల రైతు నాయకులు, చిరు వ్యాపారులు, ఏఎంసీ సిబ్బంది శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరూ బ్యాంక్ అంకౌంట్ కలిగి ఉండాలి

ఉట్నూర్, జనవరి 20 : ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని ఉట్నూర్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ నాబార్డ్ ప్రతినిధి రాంరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బీర్సాయిపేట్, మోతీరాంగూడలో బ్యాంక్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో డిజిటల్ లావాదేవీలు పెరిగాయన్నారు. బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్, పెన్షన్, పిల్లల పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఎదులాపురం/ఇంద్రవెల్లి, జనవరి 20 : నార్నూర్ మండలంలో జరిగిన ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో రిమ్స్ దవాఖానలో క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. సోమవారం ఉదయం ఇంద్రవెల్లి మండలానికి చెందిన తొడడం నాగుబాయి (75) మృతి చెందింది. గుడిహత్నూర్ మండలంలోని సూర్యగూడకు చెందిన మాల్కుబాయి (45)ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. కాగా ఆదివారం రాత్రి కుమ్ర మల్కు(61) చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. వీరిలో ఏడుగురికి ఆర్థో సర్జరీలు చేయనున్నట్లు రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డాక్టర్ సమీఉద్దీన్ తెలిపారు.

జాతీయస్థాయిలో ప్రతిభ

నార్నూర్, జనవరి 20: నార్నూర్ జీన్‌గూడకు చెందిన గంధార్‌బాయి-సూర్యకాంత్ దంపతుల కుమారుడు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇటీవలే నేషనల్ మెటీరియాలజీ ఒలింపియాడ్ ఎర్త్‌సైన్స్ , క్లైమేట్ చేంజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో కావాలే ఓంకార్ తన ప్రతిభను కనబర్చి మూడోస్థానం సాధించాడు. ఢిల్లీలోని మోసం భవన్‌లో శాస్త్రవేత్తల చేతులు మీదుగా అవార్డును అందుకున్నాడు. ఉపాధ్యాయులు, పంచాయతీ ఆవరణలో